for more materials visit www.educationobserver.com/forum

Series : SKS/1

Code No. **7/1**

Roll No.

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains 4 printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains 12 questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minutes time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# TELUGU

# తెలుగు

*సమయం : 3 గంటలు ]* *[మొత్తం మార్కులు : 100*

*Time allowed : 3 hours]* *[Maximum Marks : 100*

## విభాగం - ఎ

1. (అ) ఈ క్రింది పద్యాలలో ఒక దానికి గణ విభజన చేసి, పద్య లక్షణాలతో సమన్వయం చేయండి. **1 × 5 = 5**

    (i) ఎంచన్ సీతకు మాయ సీత( దగునట్లేర్పాటు గావించి తా(

    (ii) నీరే ప్రాణాధారము
    నోరే రసభరితమైన నుడువులకెల్లన్

   (ఆ) క్రింది అలంకారాలలో రెండింటిని సోదాహరణంగా వివరించండి. **2 × 5 = 10**

    (i) ఉత్ప్రేక్షాలంకారం

    (ii) రూపకాలంకారం

    (iii) అర్థాంతరన్యాసాలంకారం

for more materials visit www.educationobserver.com/forum

2. ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగు లోనికి అనువదించండి. 1 × 7 = 7

That was the time when revolutionary movements were flaring up in the country. British government wanted to suppress Indians completely. While studying in Banaras, the love for the motherland was developed in the tender, but firm mind of Chandra Sekhar Azad. The daring incident of Chandra Sekhar throwing a stone at a policeman was the first step towards the road of revolution. The harsh punishment of fifteen lashes established Chandra Sekhar as a popular revolutionary. He accepted the punishment valiantly and did not ever think of bowing down or asking for mercy. It was indeed a heart-rending sight to see the young boy hailing enthusiastically for the nation even when flesh hung loose from his body and the body bled at several places.

## విభాగం - బి

3. క్రింది గద్యాంశాన్ని చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 2 = 10

మండలం అంటే ప్రాంతం. ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఎక్కువ మంది మాట్లాడే భాషను మాండలిక భాష అంటారు. మాండలిక భాష అనేది ప్రత్యేక భాష కాదు. మాతృభాషతో లేదా ప్రధాన భాషతో కొంత కాలం సంబంధం లేకపోవడంవల్ల కాని లేదా ఇతర భాషల ప్రభావం వల్ల కాని మాండలిక భాషా స్వరూపాలు ఏర్పడవచ్చు. రాజకీయ, చారిత్రక కారణాల వల్ల కాని, రాష్ట్రాల విభజన, కొండలు నదులవల్ల, రాకపోకలు లేకపోవడం వల్ల కూడా మాండలిక భాషలు ఏర్పడతాయి. కులాన్ని బట్టి, వృత్తిని బట్టి, మతాన్ని బట్టి మాండలిక భేదాలు ఏర్పడతాయి. మన దేశంలో కొన్ని కులాల భాష ప్రత్యేకంగా ఉంటుంది. కమ్మరి, కుమ్మరి, జాలరి, వడ్రంగి మొదలైనవారి భాష ప్రత్యేకంగా ఉండి వృత్తిమాండలికాలుగా వ్యవహరింపబడతాయి.

తెలుగులో నాలుగు ప్రధానమైన మాండలిక భాషలు ఉన్నాయి. (1) సాగరాంధ్ర మాండలికం, (2) కళింగాంధ్ర మాండలికం, (3) రాయలసీమ మాండలికం, (4) తెలంగాణా మాండలికం. కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల్లోని భాషను కోస్తా మాండలికం లేదా సాగరాంధ్ర మాండలికం అంటారు. చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు అనంతపురం జిల్లాల్లో భాషను రాయలసీమ మాండలికం అంటారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల భాషను కళింగాంధ్రం అని వ్యవహరిస్తారు. సాగరాంధ్రంలో గుడి అంటే, రాయలసీమలో దేవళం, తెలంగాణాలో మందిరం, కళింగాంధ్రలో కోవెల అనీ వ్యవహరిస్తారు. అంటే మిగతా ప్రాంతాల్లో గుడి అనరనీ, కోవెల అనరనీ కాదు.

ప్రశ్నలు :

(i) మాండలిక భాష అంటే ఏమి ?

(ii) మాండలిక భేదాలు ఎలా ఏర్పడతాయి ?

(iii) వృత్తి మాండలికాలు ఏవి ?

(iv) తెలుగు లోని ప్రధాన మాండలికాలు ఏవి ?

(v) కళింగాంధ్రం ఏది ?

for more materials visit www.educationobserver.com/forum

## విభాగం - సి

4. ఈ క్రింది వానిలో ఏదైనా ఒక విషయాన్ని గురించి రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి. **1 × 10 = 10**

   (i) పర్యావరణ పరిరక్షణ

   (ii) నీకు నచ్చిన కవి

   (iii) లంచగొండితనం - నిర్మూలనా మార్గాలు

## విభాగం - డి

5. క్రింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాల్ని రాయండి. **1 × 4 = 4**

   (i) ముగింపు దగ్గరకు వచ్చే లోపల వ్యర్థగీతమై పోతున్నది.

   (ii) ప్రలోభపూరితమైనది ఈ ప్రపంచం.

6. క్రింది వానిలో రెండింటికి సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

   (i) అజంతా కవితలోని వైశిష్ట్యం తెల్పండి.

   (ii) అజంతా చిత్రాలలో వ్యక్తమయ్యే భారతీయ జీవన సంస్కృతిని పేర్కొనండి.

   (iii) అన్నమయ్య జీవన వృత్తాంతం విశదీకరించండి.

7. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. **1 × 8 = 8**

   (i) 'పడిపోతున్న అడ్డుగోడలు' లో సామాజిక ఇతివృత్తం వివరించండి.

   (ii) పగ నాటికలో నరసింహారెడ్డి స్వభావం తెల్పి, పోలీసుల నుంచి అతడు తప్పించుకున్న విధం వివరించండి.

8. క్రింది వానిలో ఒక పద్యాన్ని పరిచయం చేసి, అన్వయ క్రమంలో ప్రతి పదానికి అర్థం వ్రాసి, తాత్పర్యాలను పేర్కొనండి. **1 × 8 = 8**

   (i) ఆఱడిఁ బోకయున్ ఫలము నందుటయుం గని పల్క నేరమిన్
   మాఱట నోరిదాన నయి మాటలు చిత్తమునందు నిల్ప కేఁ
   గాఱులు ప్రేలెదన్ వినుడు కర్జము నెగ్గును గాన నల్కమై
   వీఱిడియైన మానిసికి వెండి వివేకము గల్గ నేర్చునే.

for more materials visit www.educationobserver.com/forum

(ii) ఆయువు గల్గు నాల్గు గడియల్ కనిపెంచిన తీవతల్లి జా
తీయతదిద్ది తీర్తుము- తదీయ కరమ్ములలోన స్వేచ్ఛమై
నూయల లూగుచున్ మురియుచుందుము- ఆయువు దీరినంతనే
హాయిగ కన్ను మూసెదము- ఆయమ చల్లని కాలిౘ్రేళ్ళపై

9. క్రింది వానిలో ఒక దానికి అర్థ సందర్భాల్ని రాయండి. **1 × 4 = 4**

(i) నోరెండజొచ్చె కన్నులు గానవయ్యె.

(ii) కులాంగన నిట్లొనర్తురే !

10. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. **1 × 8 = 8**

(i) యజ్ఞదత్తుని తల్లి దండ్రులు దుఃఖించిన విధం తెల్పండి.

(ii) మానవుల నుంచి పుష్పాలు ఏమి ఆశిస్తున్నాయి ?

11. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. **1 × 8 = 8**

(i) శతక లక్షణాల్ని తెల్పి, ఏదైనా ఒక భక్తి శతకాన్ని వివరించండి.

(ii) నాటక లక్షణాల్ని వివరించి, ఏదైనా ఒక నాటకాన్ని పరిచయం చేయండి.

12. క్రింది కవులలో ఇద్దరిని పరిచయం చేయండి. **2 × 4 = 8**

(i) శ్రీశ్రీ

(ii) రాయప్రోలు

(iii) తిరుపతి వెంకట కవులు

---